కాశ్మీర్‌లోయలో హిమవత్పర్వత సానువుల మధ్య ఓ గెస్ట్‌హౌస్. హిందీ సినీ దర్శక చక్రవర్తి వినాయకరావ్ అందులో ఒక సూట్‌లో కూర్చొని, ఫైర్‌ప్లేసు దగ్గర్నుంచి, గాజు కిటికీ గుండా మల్లె పూరేకుల జల్లులా కురుస్తున్న హిమపాతపు అందాల్ని ఆస్వాదిస్తూ స్కాచ్ విస్కీ సేవిస్తున్నాడు.

ఉన్నట్టుండి వినాయకరావు గాడిద ఓండ్ర పెట్టునట్టు త్రేన్చి, ఆ తరువాత ట్రక్కర్‌లో నుంచి గులకరాళ్ళు దొర్లిపడుతున్న శబ్దంతో దడదడలాడే ఓ సుదీర్ఘమైన నవ్వు నవ్వాడు.



# ఓ సినిమా(య) కథ

-అయినాల కనకరత్నాచారి

స్కాచ్ విస్కీగ్లాసులో పోసి టిన్ బీరు కలువుతున్న సెక్రటరీ గోవిందు, ఆ నవ్వుకు గడగడలాడి అదిరిపడి చూశాడు వినాయకరావుకు కాశ్మీరీ దయ్యమేదైనా పట్టిందేమోనని. ఆయన ముఖం చూసి ఓ నిమిషంలో తేరుకుని, "ఏమిటండీ! ఏమైంది మీకు?" అని అడిగాడు ఆందోళనగా.

"నాకేమీ కాలేదు కాని పక్క సూట్లో ప్రొడ్యూసర్స్ ఏం జేస్తున్నారు?" అని అడిగాడు వినాయకరావ్.

"కాశ్మీరీ సుందరీమణులతో రాసక్రీడలాడుతున్నారు. అయిదు వందల రూపాయిలకు సరుకు మాట్లాడ అయిదువేల రూపాయిలు చెప్పాడు ప్రొడక్షన్ మేనేజర్. ఒక్కొకరికి ఒక్కొకరు చాలక యిద్దరూ కలిసి నలుగుర్ని బుక్ చేసుకున్నారు" అని చెప్పాడు గోవిందు.

"పోనీలే. ప్రొడక్షన్ మేనేజర్ పిల్లలు గలవాడు. నెక్స్టియియర్ తనకొక పిక్చర్ చేసి పెట్టమని గూడా అడిగాడు. ఎప్పుడూ పల్లకీ మోయడమేనా? అతడు మాత్రం పల్లకీ ఎక్కొద్దా?" అన్నాడు వినాయకరావ్.

"సరేగానిసార్! తిరుపతి పరిసరాల్లో తీయాలనుకున్న యీ పాటను అకస్మాత్తుగా కాశ్మీర్‌కి మార్చారేమిటి?" అని బుర్రగోక్కుంటూ అడిగాడు గోవిందు.

"అదా! అదే అగ్రదర్శక రాజకీయం. ఈ సినిమా టాకీ భాగం మొ... పూర్తయిపోయింది. అయిదు పా...లు గూడా చిత్రీకరణ జరిగాయి. ఈ ఒక్కటే మిగిలుంది. మనం మద్రాసులో వుండగానే అన్ని యేరియాల బిజినెస్సూ అయిపోయింది. యాభైలక్షల నికరలాభం వస్తుందని నిర్మాతలు నాతో చెప్పారు. ఈ పిక్చర్ మీద నాకూ నమ్మకముంది. ఈ పాట తిరుపతి పరిసరాల్లో షూట్ చేస్తే అయ్యే ఖర్చు అయిదు లక్షలు. అఫ్‌కోర్స్ యీ ఖర్చు తీసేసేవాళ్ళు లాభం లెఖ్ఖ తేల్చారనుకో అదే అదే ఆదద్దమ్మలు చేసిన మహాపరాధం.

దాంతో రెండు రోజులు నేనూ బాగా ఆలోచించాను. ఈ సినిమాకు ఈ పాట హైలైట్ కావాలి. ప్రేక్షకులు మనకు బ్రహ్మరథం పట్టాలి అనుకున్న మీదట నిర్మాతలకు ఫోన్ చేశాను. ఆ పాట తిరుపతి పరిసరాల్లో ముందు చూసిన లొకేషన్లలో పిక్చరైజ్ చేయడంలేదు. అంత మంచి పాటను అక్కడ తీసి నాశనం చేస్తామేమోననిపిస్తుంది. కాబట్టి అదే దానికి కావలసిన లొకేషన్లు గూడా చూసొద్దామని చెప్పాను" అంటూ నిండుగా నవ్వాడు దర్శక చక్రవర్తి.

"మరి అనుకొన్న లొకేషన్‌లో అన్నీ సిద్ధం చేశాక షూటింగెందుకు ప్యాకప్ చేయించారు?"

"నీ బేతాళ ప్రశ్నలతో నా తల తింటున్నావు గదరా గోవిందూ!

అయితే విను. కమింగ్ టు ది పాయింట్. ఆ లొకేషన్ నాకెమేరా కంటితో చూసేప్పటికి నాలో ఓ ఆలోచన ఫ్లాష్ అయింది. అక్కడో గమ్మత్తయిన కాస్ట్లీ సెట్టింగ్ వేయించి వెయ్యి మంది ఎగ్‌స్ట్రాల్ని పెట్టి పాట చిత్రీకరిస్తే బాగుంటుందని."

"ఇది మా భేషుగ్గా వుంది. అందుకే షెడ్యూలు, కాశ్మీర్‌లోయలో రంగురంగుల హంగులతో డాన్సులతో రమణీయంగా వేయమని చెప్పాను.

వారు ఎగిరి గంతేసి ఏర్పాట్లు చేశారు. ఆఫ్‌కోర్స్! దాని కొక ఎడిషన్ తగిలించి చెప్పాననుకో" అంటూ యింకో పెద్ద సిప్ చేశాడు. దాంతో అరగ్లాసు ఖాళీ అయింది.

"ఏమిటో ఆ ఎడిషన్" అన్నాడు గోవిందు ఆసక్తిగా.

"వీళ్ళదే తరువాత పిక్చర్ గూడా మనతో అగ్రిమెంటు అయింది గదా! మీరు అగ్రదర్శకులైనారేమో ననిపిస్తూంది!"

మళ్ళ పప్పులో కాలేశావ్ గోవిందూ! నువ్వు చెప్పిన రెండు పాయింట్లూ కాదు. ఇది నిర్మాతలకు పట్టబోయే చీడ" అన్నాడు వినాయకరావు గ్లాసు నింపమని సైగచేస్తూ.

గ్లాసులో విస్కీపోస్తూ "మరయితే అయిదొందలు పెద్దపెద్ద బానల్లాంటి కుండలెందుకు తెమ్మన్నారు?" అని అడిగాడు మళ్ళీ.

"ఇక్కడ కుండలు దొరకవు. లఢక్ ప్రాంతం నుండి లారీల మీద తెప్పించాలి. పాట కాస్ట్లీగా వుండాలి గాబట్టి దానికి వాడే వస్తువులకయ్యే ఖర్చు గూడా కాస్ట్లీగా వుండాలి. కేవలం కుండల్తో వదుల్తాననుకుంటున్నారా? వాటి మీద గడప్పచ్చరంగు పూసి, నలువు ఎరువురంగుల్లో భూతం బొమ్మలు వేయాలి. అవి ప్రతి ఫిమేల్ డాన్సర్ తలమీదా బోర్లించాలి. ఆ తరువాత అయిదు వందల భూతం మొహం రంగు కుండల్ని తలలకు తగిలించుకొన్న డాన్సర్లు రాష్ట్రాల విభజనతో సహా ఇండియా మాప్‌లా అమర్చబడతారు. అదంతా హెలికాప్టర్ మీద నుంచి యేరియల్ షాట్స్‌గా చిత్రీకరించాలి. ఆ తరువాత అయిదు వందల మంది అడవి మగాళ్ళు తలా ఒక గదలాంటి కర్రతో కుండలు పగులగొట్టాలి. ఆ కుండల మూతులు ఆ ఎగ్‌స్ట్రాల మెడలలో కడియాల్లా మిగిలిపోవాలి. కట్ చేస్తే ఆ మూతల కడియాల్ని నర్తకీమణులు తమ స్తనాల పొందికపై లయగా ఏక కాలంలో ఎగిరించాలి. అది మనం కెమేరాలో పట్టాలి. ఇక చూడు. మన పాట హైలైట్. 'నభూతో నభవిష్యత్!'- అన్నాడు ఆవేశంగా వినాయకరావు.

"ఓర్నాయనో! ఓరి బాబోయ్! ఏమి పిక్చరైజేషన్? ఏమి దర్శకత్వం? అందుకే తమరు దర్శకచక్రవర్తులయ్యారు. దీనికంతా ఎంత ఖర్చవుతుంది బాబూ!" వినయంగా అడిగాడు గోవిందు.

"ఆ ఎంతరా! ఓ నలభై లక్షలు."

"వామ్మో! అంతఖర్చా!"

"అవున్రా! రేపు '40 లక్షలతో పాట చిత్రీకరణ' అని పబ్లిసిటీ ఇచ్చుకోవచ్చు.

దాంతో జనం ఎగబడతారు" అంటూ గ్లాసు మొత్తం ఒకే సిప్‌లో లాగించి "గోవిందూ! నీకు చెప్పక పోవడమే మిటిగాని, అసలు యీ పాటలేక పోయినా, పో[illegible] ముందనుకున్నట్టు తిరుపతి పరిసరాల్లో చిత్రీకరించినా యీ సినిమా ఎలాగూ మంచి హిట్టవుతుంది. కాకపోయినా ఆల్‌రెడీ బిజినెస్ అయిపోయింది గాబట్టి నిర్మాతల నెత్తికి చేతులు రావు. కాని వచ్చిన చిక్కల్లా యేమిటంటే మరీ యాభై లక్షలు నిర్మాతలకు లాభం వస్తే యెలాగా అని! అందుకే దాన్ని పది లక్షలకు కుదించాను.' '

"అదేంటి? వాళ్లు బాగుంటే గదా మనం బాగుండేది?"

"వాళ్లు బాగుండకేమయ్యారు? లాభంలోనే వున్నారు. ఇంకా ఆడియో, వీడియో హక్కులు, అనువాదపు హక్కులూ, డబ్బింగ్ హక్కులూ వీరి వద్దనే వున్నాయి. వాటివల్ల బొచ్చెడు డబ్బు వస్తుంది. కాకపోతే యీ పాటవల్ల వాళ్ళకు వచ్చే లాభంలో నలభై లక్షలు నష్టపోతారు. బయ్యర్లు యింకో నాలుగు డబ్బులు సంపాయించుకుంటారు. డబ్బంతా యీ యిద్దరి నిర్మాతల దగ్గర చేరకుండా పది మందికీ చేరుతుంది. అదే సినిమా సోషలిజం" అన్నాడు పొట్ట సవరించుకుంటూ.

"అవునుగాని దేవరూ! నిర్మాతల మీద మీ కెందుకంత కడుపుమంట?" అడిగాడు గోవిందు మెల్లగా ఆయన ఆలోచన పూర్తిగా అర్థమై.

"అది కడుపు మంట కాదురా! కడుపు కోత. బూడిదలాంటి యీ బుర్రలో దాగున్న నిప్పులాంటి ఆవేదన. ఈ సత్యం నీలోనే దాచుకో" అంటూ మరో గ్లాసు విస్కీ లాగించి ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్ళాడు వినాయకరావ్.

"అప్పుడు మనం 'మల్లెమొగ్గ' సినిమా తీసిన టైములో గుర్తుదెచ్చుకో–వరుసగా మనవి పది పదిహేను సినిమాలు ఫ్లాపయ్యాయి. అందులో మన సొంత సినిమాలు 'సిగ్గుసింధూరం', 'తాటతీస్తాం' కూడా వున్నాయి. ఇక వినాయకరావు పిచ్చివాడై వీధుల వెంట పడతారనుకున్నది ఫీల్డు మొత్తం. అంత వరకూ నేను కాళ్ళు కింద పెడితే కందిపోతాయేమోనని కార్పెట్లు పరచిన నిర్మాతలు; ఆ సమయంలో నేను కనబడితే, కనుచాటు చేయడం, ఫోను చేస్తే వుండి గూడా లేరని చెప్పించడం లాంటి ఎన్నో అవమానాలు రుచి చూపించారు. అటువంటి గడ్డు పరిస్థితుల్లో ఒకసారి నేను హైదరాబాదు నుండి మద్రాసు సెంట్రల్ స్టేషన్లో దిగాను. ఇంటికి పోవడానికి దాదాపు యిరవైమంది నిర్మాతలకు కారు పంపమని ఫోన్ చేశాను. తలా ఒక కుంటిసాకు చెప్పి, ఒక్కరూ నాకు కారు పంపలేదు. అందులో యీ యిద్దరు గూడా వున్నారు. అప్పటికే పాతిక సినిమాల డైరెక్టర్షీ, రెండు సినిమాల ప్రొడ్యూసర్షీ, అవమాన భారంతో ఆటోలో యింటికి చేరాను. సొంత సినిమాల వల్ల యిల్లుపోతే పోయింది, కారు గూడా మిగుల్చుకోలేని నా పరిస్థితి నాకే దీనంగా తోచింది.

అంతే ఆ తరువాత నేను చీకటిలో కొట్టుమిట్టాడుతూ పాత మిత్రుడొకడి కాళ్ళు పట్టుకొని, కథ, మాటలు, పాటలు తయారుచేసి, అతి తక్కువ ఖర్చుతో ఒక బడ్జెట్ పిక్చర్ తీశాను. గుర్తుందా! అదే "పూబంతి" అది సూపర్‌హిట్. తరువాత నన్ను చీదరించుకొన్న నిర్మాతలే నా యింటర్వ్యూ కోసం యింటి ముందు క్యూకట్టారు. బాగా గుర్తు దెచ్చుకో. అప్పటిలో నీకు ఆర్నెల్లు జీతం గూడా యివ్వలేకపోయాను. అయినా నువ్వు నన్ను వదలకుండా తినీ, తినకా నా దగ్గరే పడియేడిశావ్ కుక్కలా! గుర్తొచ్చిందా!"

"అప్పట్నుంచీ వీళ్ళను కాదనకుండానే, మరీ పైకెక్క పోకుండా యిలాంటి టెక్నిక్స్ ఉపయోగిస్తున్నాను. మనసులో పెట్టుకో. లేకపోతే మనం యీ ఫీల్డులో రాణించలేం" అన్నాడు బాధగా. ఆ కళ్ళలో అవమానభారం, ప్రతీకారం, చింతనిప్పుల్లా మండుతూ కనిపించింది.


"పొగడ్డం గాదుగాని గురూగారూ! మీలో యిప్పుడు ఒక చాణక్యుడూ, ఒక శకుని కవలపిల్లల్లా జీవం పోసుకుంటున్నారు దేవరా!" అన్నాడు గోవిందు వినయంగా నమస్కరిస్తూ.

ఈసారి ఏనుగు ఘీంకరించినట్టు త్రేన్చి, కోడిపుంజు కూత వేసినట్టు నవ్వాడు దర్శక చక్రవర్తి వినాయకరావ్. ●


భాగ్య నగరం నుండి
బెంగుళూర్ కి.......

మన రాష్ట్ర రాజధాని నగరమైన భాగ్యనగరంలో మధ్యతరగతి వర్గాల వారిని సొంతింటి వారిని చేయాలనే సత్ సంకల్పంతో దశాబ్ద కాలంనాడు నెలకొల్పిన ఇంజనీర్ సిండికేట్ మీ అందరి ఆదరాభిమానాలు చూరగొని కేవలం పదేళ్ల కాలంలోనే నగరంలో పలు ప్రాంతాల్లో వందలాది ఫ్లాట్లు నిర్మించి ఇచ్చిన. ఇస్తున్న. ఇవ్వబోతున్న సంగతి వేరే చెప్పనక్కరలేదు. అద్దె ఇల్లు ఎందుకు దండగ! ఇంజనీర్ సిండికేట్ ఉండగ! అని పిలుపు నిచ్చిన మీ ఇంజనీర్ సిండికేట్ అద్దెంటికి నెల నెల మీరు చెల్లిస్తున్న మొత్తాన్నే Housing Financial Institutes.కి చెల్లిస్తే చాలు సొంతింటి వారు కావచ్చన్న మాత్రాన్ని చెప్పడమే కాకుండ చేసి చూపిస్తున్న సంగతి మీరు ఎరుగనిది కాదు గృహ నిర్మాణానికి మూలాధారమైన సిమెంట్ మొదలుకొని ప్రతి ఒక్క బిల్డింగ్ మెటీరియల్ ధరలు హద్దూ అదుపు లేకుండా ఆకాశాన్ని తాకుతున్నా గృహనిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్,డోర్ విండో ఫ్రేమ్స్,మొసాయిక్ టైల్స్,మెటల్ హాల్లో బ్లాక్స్, యూనిట్లు,రవాణాసౌకర్యం సొంతంగా కలిగి ఉండటంతో ఆ హెచ్చు యొక్క భారాన్ని ఏనాడు మీ పై పడనీయకుండ "అందరికి అందుబాటు ధరల్లో ఇల్లు– అది ఇంజనీర్స్ సిండికేట్‌కే చెల్లు" అన్న నినాదానికి మొక్కపోనీయలేదు సొంత ఇల్లు తీరని కోరిక కాదుసుమా ద్వారా ఎంతో మందిని ఆచరణలో చూపిస్తున్న ఇంజనీర్స్ సిండికేట్ ప్రముఖ Housing Financial Institutes నుండి మీరు ఫ్లాట్ కొనుగోలుకు ఋణ సౌకర్యం పొందటానికి ఉచిత సేవలు అందించడమే కాకుండా స్థోమత ఉన్నా సాంకేతి కారణాం వల్ల ఋణం పొందలేని వారికోసం Er. Reddy Housing Finance Pvt Ltd. ని మీ వంతు వాటాసొమ్ము చిట్ రూపంలో పొందడానికి Ravipriya Chit Fund Pvt Ltd. స్థాపించి ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు ఆర్థిక వనరుల్ని సమకూర్చి పెడుతున్నది కావున "మధ్య తరగతి వారికి ఆశ్రయం ఇంజనీర్స్ సిండికేట్ వారి ఆశయం" అనడం ఆశ్చర్యకరం కాదేమో. ఇలా గృహ నిర్మాణ రంగంలో సివిల్ ఇంజనీర్లను కూడ గట్టుకొని విరామ మెరుగక పరిశ్రమిస్తున్న మీ ఇంజనీర్స్ సిండికేట్ రాష్ట్ర గవర్నర్ మాన్య శ్రీ కృష్ణకాంత్ చేతుల మీదుగా CITD అవార్డు · మహాత్మాగాంధి అవార్డు, వివేకానంద ప్రగతి అవార్డు 'గృహ రత్న' బిరుదు పొందినా తన కర్తవ్యం ఇంతటిలోనే ముగిసిందని ఎంచక కృషిని పెంచి సేవలను విస్తరిస్తున్నది. మధ్య తరగతి వర్గాలే తన మిత్రులని ఎంచే వారి శ్రేయస్సే తప్ప వర్గ,వర్ణ,ప్రాంత,భాషా,బేధాలు ఎరుగని మీ ఇంజనీర్స్ సిండికేట్ బెంగుళూరు నగరానికి కేంద్రమైన మెజస్టిక్ సెంటర్‌కు కేవలం 16 కి.మీ దూరంలోని మాగాడి రోడ్లో 900 డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మిస్తూ కేవలం 1,50,000,నుండి 3,00,000 వరకు అందిస్తున్నది. ఈ ఫ్లాట్లు సొంతం చేసుకోవడానికి సంకల్పించినవారు జనవరి 26 వ తేదిలోగా మాకు తెల్పి ప్రకటన వెలువడిన 30 రోజుల్లో బుక్ చేసుకొన్నవారికి ఫ్లాట్ ధరపై 1% రాయితి కానుకగా లభిస్తుంది. ఈ సమాచారాన్ని అనుమేఘాం పైన బెంగుళూరులోని మీ మిత్రులకి,బంధువులకి చేరవేయండి, ఇంజనీర్స్ సిండికేట్‌తో మీ కున్న సంబంధ బాంధవ్యాలను వివరించండి,మీరు పొందిన సేవల్ని విప్పి చెప్పండి. వారికి సలహా ఇవ్వండి,సిఫార్సు చేయండి, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం,పబ్లిక్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్ తదితర మధ్య తరగతి ఉద్యోగస్తులకు బుకింగ్ కోసం ఇదే మా ఆహ్వానం.

సదా మీ సేవలో.



మీ........
K. RAVINDER REDDY
B.Tech (civil), M.I.E,M.I.G.S.,
Managing Director

Engineers who know housing better
ENGINEERS SYNDICATE (India)Pvt.,Ltd.,
Corporate Office: Jana Priya House 3-6-115, St.Mary's College Road, Himayatnagar, Hyderabad. ✆ 230202 , 230909

విల్సన్ గార్డెన్‌లో బెంగుళూరు కార్యాలయం అతి త్వరలో ప్రారంభం

Team of Engineers - Dream of Masses

CITIZEN ADS